గోదావరి మాతకు హారతి ఇస్తున్న అర్చకులు

కాళేశ్వరంలో గోదావరికి హారతి

కాళేశ్వరం, జూన్ 22 : కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం ఆధ్వర్యంలో శనివారం గోదావరి మాతకు హారతి ఇచ్చారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెలా పౌర్ణమి రోజున హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దేవస్థానం నుంచి మంగళ వాయిద్యాలతో నది వద్దకు వెళ్లిన వేద పండితులు, అర్చకులు హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించిన స్థపతి

కాళేశ్వరం, జూన్ 22 : కాళేశ్వర ముక్తిశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం శనివారం సందర్శించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ కార్యాలయంలో ఈవో మారుతి, గ్రామస్తులు, దేవాదాయ శాఖ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం మహా సర్వతీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న అమ్మవారి విగ్రహాన్ని ఎక్కడ ప్రతిష్టించాలో పరిశీలించారు. అలాగే మిగతా విగ్రహాలను కూడా ఆయన పరిశీలించారు. లడ్డూ కౌంటర్ నుంచి భక్తులు మహా సరస్వతి ఆలయానికి రావడాన్ని కూడా పరిశీలించారు. ఉన్నతాధికారులకు రిపోర్టులు పంపి వచ్చిన రిపోర్టులు, ప్లాన్‌ను త్వరలో ఆలయానికి పంపనున్నట్లు స్థపతి తెలిపారు. ఆయన వెంట ఎస్ఈ మల్లికార్జున్‌రెడ్డి, డీఈలు రమేశ్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

విగ్రహాలను పరిశీలిస్తున్న స్థపతి వల్లినాయగం

గ్రామ పంచాయతీ కార్యాలయం, వెంకటాపురం
మండలం వెంకటాపురం, జిల్లా ములుగు.

GP.No. 1496/V/2024 **వేలము ప్రకటన** 21-06-2024

ఇందుమూలముగా సమస్త గ్రామ ప్రజలకు తెలియపర్చునది ఏమనగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీకి సంబంధించిన మార్కెట్ ఆశీలు, జంతువధశాల మరియు బండెల దొడ్డి వసూలు చేసుకొనుటకు హక్కు **2024-2025** సంవత్సరమునకు అనగా **తేది. 01-07-2024 నుండి 31-03-2025 వరకు** గ్రామ పంచాయతీ వెంకటాపురంలో **తేది. 26-06-2024 రోజున** ఉదయం 11.00 గం.లకు శ్రీయుత మండల పంచాయతీ అధికారి వెంకటాపురం గారి సమక్షంలో వేలంపాట నిర్వహించబడును.

మార్కెట్ ఆశీలు తైబజార్ (గంపచిట్టి) రుసుము వసూలు వివరములు

క్ర.సం.	వివరములు	2024-25 సం॥నకు కొత్త రేట్లు (రూ.)లలో	క్ర.సం.	వివరములు	2023-24 సం॥నకు రేట్లు (రూ.)లలో
1	లారీ	100 ఒకవంద	8	పాత బట్టలు	50 యాబది
2	వ్యాను	70 డెబ్బది	9	నెత్తిగంప, కంకులు	10 పది
3	టాటా ఏస్	50 యాబది	10	పండ్ల దుకాణం	30 ముప్పది
4	ట్రాక్టర్, ఆటో&ట్రాలీ, ఎరువులు, సామాన్లు, బియ్యం, కిరాణ సామాన్లు తోలకం	40 నలుబది	11	సైకిలు, మోటార్ సైకిల్	15 పదిహేను
			12	ఫాన్సీ, కిరాణా, నూనె, మిఠాయి, తినుబండారాల అమ్మకం	30 ముప్పది
5	ఎడ్ల బండి	30 ముప్పది	13	ఎండుచేపలు, రొయ్యలు, ఎల్లిగడ్డ, అల్లం, మాంసం, కోళ్ళు, కూరగాయలు, పచ్చి చాపలు, ఆవరాలు, ఇతరములు	30 ముప్పది
6	4 చక్రాల బండి	40 నలుబది			
7	కొత్త బట్టలు	40 నలుబది			

వేలం పాట నిబంధనలు

1) వేలం పాటలో పాల్గొనువారు గాని వారి కుటుంబ సభ్యులు గాని గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీ ఉండరాదు.
2) వేలంపాటలో పాల్గొనువారు మార్కెట్ ఆశీలు (గంపచిట్టి)కి రూ. 50,000/-లు డిపాజిట్ చేయవలెను.
3) హెచ్చు పాటాదారు అయిన కాంట్రాక్టర్ పాటపాడిన సగం పైకము అదే రోజు సా॥ 5.00 గం.ల వరకు సగం చెల్లించవలెను. లేనిచో వారి యొక్క డిపాజిట్ రద్దుపర్చి రెండవ పాటదారునికి పాట ఇవ్వబడును.
4) పాట పాడిన పాటాదారు మిగిలిన పాట యొక్క రుసుము (డబ్బులు) రెండు వాయిదాల పద్ధతిలో చెల్లించగలరు. అనగా నాలుగు నెలలకు ఒకసారి.
5) గ్రామ పంచాయతీ నిర్ణయించబడిన రేట్ల కన్నా ఎక్కువ వసూలు చేయకూడదు. చేసినచో గ్రామ పంచాయతీ మీ యొక్క వేలంను రద్దు చేయు అధికారం కలదు.
6) మార్కెట్ ఆశీలు తైబజారు/గంపచిట్టి పుస్తకములు కాంట్రాక్టుదారు స్వంత ఖర్చులతో ముద్రించుకొని గ్రామ పంచాయతీ సీలు వేయించిన తదుపరి వాడవలెను.
7) వేలం పాటలో షెడ్యూలు తెగలు (ST)లు, చెందినవారు మాత్రమే పాల్గొనవలెను.
8) వేలం పాటలో పాల్గొనువారు (ST) కుల ధృవీకరణ పత్రము సమర్పించవలెను.
9) రూ. 1,00,000/- (లక్ష) విలువలగల సర్వేన్సీ, తహశీల్దార్ లేదా గ్రామ పంచాయతీ సెక్రటరీ ఇచ్చిన, ధరఖాస్తుతో జతపర్చవలెను.
10) వెంకటాపురం మార్కెట్ ఆశీలు వసూలు ఏరియా వెంకటాపురం (Z), వెంకటాపురం (G), శివాపురం, నాయకుల గూడెం, SC మర్రిగూడెం వరకు.
11) వేలంపాట పాడిన పాటాదారు వారి యొక్క అకౌంట్ సంబంధించిన ఖాళీ చెక్కులు (3) ఇవ్వాలి.

సం/- **గగ్గూరి ప్రవీణ్‌కుమార్**
పంచాయతీ కార్యదర్శి గ్రా. పం॥ వెంకటాపురం, మం॥ వెంకటాపురం, జి॥ ములుగు.

సం/- **ఆర్. హనుమంతరావు,**
ప్రత్యేక అధికారి,
మం॥ వెంకటాపురం, జి॥ ములుగు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర ॥ 9502879612.
KMM_11687

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్వరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

WANTED

jobs Apply Now!

★Corel Draw, Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, జూన్ 22 : రామప్పలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశించారు. శనివారం పురావస్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రామప్ప అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రసాద్ స్కీంలో భాగంగా 10 ఎకరాల విస్తీర్ణంలో రూ. 61.99 కోట్ల నిధులతో నిర్మాణం చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. యునెస్కో నిబంధనల ప్రకారం.. అభివృద్ధి పనులకు కావాల్సిన భూ సర్వేలను నిర్వహించాలని పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్‌ను కోరగా, త్వరలోనే పరిశీలించి, సర్వే చేపడుతామన్నారు. పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రోహిణీ పాండే అంబేద్కర్, జిల్లా పురావస్తు శాఖ అధికారి మల్లేశ్, సర్వేయర్ ప్రశాంత్, ఏఈ విజయ్, క్షేత్ర పౌండేషన్ సూర్యనారాయణమూర్తి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివకుమార్, రఫీక్ పాల్గొన్నారు.

పురావస్తు శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

యూనివర్సిటీ భూములు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలి

గిరిజన యూనివర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ములుగులో కేటాయించిన భూములను ఆక్రమించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం ఆయన గట్టమ్మ ఆలయం ఎదుట ఉన్న యూనివర్సిటీ భూములను పరిశీలించారు. ముందుగా భూముల వివరాలను, మ్యాప్‌ను అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, తహసీల్దార్ విజయ్‌భాస్కర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారునుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్థలం చుట్టూ సరిహద్దు స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఆర్ఐ విజేందర్, సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలపై దృష్టి సారించాలి

గ్రామాల్లోని సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ టీఎస్ దివాకర సూచించారు. శనివారం ఆయన కలెక్టరేట్ నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. 9 మండలాల్లోని ప్రతి జీపీలో నెలకొన్న సమస్యలపై వివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారులు మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల వారీ పరిస్థితులపై అవగాహన తెచ్చుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గొత్తికోయలు వైద్యుల సలహాలు పాటించాలి

గోవిందరావుపేట, జూన్ 22 : గొత్తికోయలు వైద్యాధికారుల సూచనలు తప్పక పాటించాలని టీబీ పోగ్రామ్ జిల్లా అధికారి పోరిక రవీందర్ అన్నారు. మండలంలోని పస్రా పీహెచ్‌సీ పరిధిలోని దేవుడిగుట్ట గొత్తికోయగూడేనికి పీహెచ్‌సీ వైద్యాధికారి మధుతో కలిసి బైక్‌పై 10కిలో మీటర్లు అడవిలో వెళ్లి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేయగా ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. అవసరమైన మందులు అందించామన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నర్సింగరావు, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింగరావు, హెల్త్ సూపర్‌వైజర్ పుష్ప, ఏఎన్ఎం సంపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రవీందర్‌నాయక్

అటవీ గ్రామాలను సందర్శించిన డీఎంహెచ్‌వో

తాడ్వాయి, జూన్ 22 : మండలంలోని అటవీ గ్రామాలైన బందాల, బొల్లపల్లి, పోచాపూర్‌తో పాటు లోలెవల్ వంతెనను శనివారం మండల స్పెషల్ అధికారి, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య తహసీల్దార్ రవీందర్, ఎంపీవో శ్రీధర్‌రావుతో కలిసి పరిశీలించారు. రానున్న మూడు నెలల్లో వర్షాలు భారీగా పడితే గ్రామాలకు రవాణా సౌకర్యం కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. అధికారుల సూచనల మేరకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు రావాలని సూచించారు. పోచాపూర్ బ్రిడ్జి రెండు వైపులా నాలుగు సైడ్స్ తెగిపోయి ఉన్నందున కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులకు తెలిపారు. కాగా, గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం బుల్లెపల్లిలోని అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యాధికారికి సూచనలు చేశారు.

రక్త పరీక్షలు చేయిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

పాఠశాలల్లో అదనపు కలెక్టర్ తనిఖీలు

ఏటూరునాగారం, జూన్ 22 : మండలంలోని షాపల్లి, దొడ్ల, మల్యాల గ్రామాల్లో అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం ఆకస్మికంగా పర్యటించి పలు పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. షాపల్లిలో అమ్మ ఆదర్శ పనులను పరిశీలించి ఇప్పటి వరకు చేపట్టిన వివరాలు తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో చేపట్టారో లేదో పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మల్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ ద్వారా చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. గత ఏడాది వచ్చిన వరదల సమయంలో పాఠశాల ముంపునకు గురైన వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణపై ఆరా తీశారు. దొడ్ల, కొత్తూరు గ్రామాల్లో మిషన్‌భగీరథ నీటి సరఫరాపై సర్వేను పరిశీలించి ఇంటి యజమానులతో మాట్లాడారు. ఆమెవెంట ఏఈ లక్ష్మణ్ ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్

మనవస్తాపంతో ఒకరు ఆత్మహత్య

గోవిందరావుపేట, జూన్22 : కుటుంబ సమస్యలను తాళలేక మనస్తాపానికి గురై జట్టి ప్రభాకర్ (55) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. చల్వాయి గ్రామానికి ప్రభాకర్ ఏడాది నుంచి కుటుంబ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని చెప్పారు. ఈ నెల 20న అదే గ్రామానికి చెందిన తన అక్క ఇంటి వద్దకు రాత్రి 7గంటల సమయంలో భోజనానికి వెళ్లాడన్నారు. మరుసటి రోజు నుంచి కనిపించకుండా పోయాడు. శనివారం ఇంట్లో నుంచి వాసన వస్తున్నట్లు ఇంటి పక్క వారు గమనించి కిటికీలు తెరిచి చూడగా ప్రభాకర్ ఉరి వేసుకొని మృతిచెందినట్లు గుర్తించారు. మృతుడి సోదరుడు జయరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. కాగా, మృతుడు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశాడని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

ములుగురూరల్, జూన్ 22 : అదనపు వరకట్నం కోసం వేధించిన ముగ్గురిపై ములుగు పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రామచంద్రాపురానికి చెందిన కుదిపాక మమతను 2016లో వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన గోపితో పెండ్లి చేశారు. ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత గోపి అతని తల్లి బుచ్చమ్మ, తండ్రి సాంబయ్య అదనపు కట్నం కోసం మమతను వేధిస్తున్నారు. దీంతో మమత నాలుగు నెలల క్రితం రామచంద్రాపురంలో పుట్టింటికి వచ్చింది. భర్త కాపురానికి తీసుకెళ్లకపోవడంతో మమత తనను అదనపు కట్నం కోసం వేదిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోపి, బుచ్చమ్మ, సాంబయ్యపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఓసీ-3 వద్ద నగరంపల్లి రైతుల ధర్నా

గణపురం, జూన్ 22 : మండలంలోని ధర్మారావుపేట రెవెన్యూ గ్రామ శివారు ఓసీ-3 వద్ద నగరంపల్లి గ్రామానికి చెందిన రైతు గొర్రె రవి ఆధ్వర్యంలో శనివారం రైతులు పనులను అడ్డగించి ధర్నా చేపట్టారు. సింగరేణి యాజమాన్యం తమ భూములను భూసేకరణలో భాగంగా తీసుకుని నష్టపరిహారం ఇవ్వకుండానే పనులు చేపడుతున్నదని, పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు వచ్చిన సింగరేణి అధికారులు పనులను అడ్డగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ తమ భూములను తీసుకొని తమపైనే కేసులు పెడుతామని బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్యాకేజీ, నష్ట పరిహారం ఇస్తే ఎందుకు నిరసన తెలుపుతామని ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమ భూములకు సంబంధించి పరిహారం వెంటనే అందించాలని వారు కోరారు.

ఓసీ-3 వద్ద ధర్నా చేస్తున్న రైతులు

కుందయ్యపల్లిలో తాగునీటికి కటకట

గణపురం,జూన్ 22: మండలంలోని చెల్పూరు పంచాయతీ పరిధి కుందయ్యపల్లిలో రెండు వారాలుగా ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. మోటర్ కాలిపోవడంతో నల్లాల ద్వారా తాగునీరు రావడం లేదు. మిషన్ భగీరథ పైపులైన్ ఇంటింటికీ ఉన్నప్పటికీ సరిపడా రావడం లేదని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రారెడ్డిని వివరణ కోరగా, తాము భగీరథ సర్వే చేస్తున్నామని, ప్రస్తుతం నిధుల కొరత ఉందని, అయినప్పటికీ మోటర్ రిపేర్ చేయించి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

మహిళకు అండగా నిలిచినందుకు అభినందనలు

మహదేవపూర్/ కాటారం, జూన్ 22 : కాళేశ్వరం ఘటనలో బాధిత మహిళకు అండగా నిలిచి బాధ్యుడైన ఎస్సై భవానీ సేన్‌పై చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ అధ్యక్షుడు మేడిపల్లి పాపయ్య అభినందలు తెలిపారు. శనివారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడారు. కాళేశ్వరం ఘటన పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పీక కిరణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు పొట్ల పోచయ్య, ఆదివాసీ దళిత మహిళా హక్కుల సంఘం కన్వీనర్ సరస్వతి కానిస్టేబుల్‌పై జరిగిన ఘటన వివరాలు సేకరించారు. ఘటన వివరాలను కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కానిస్టేబుల్‌కు ఎస్సై ద్వారా ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వారి వెంట దళిత సీనియర్ నాయకులు లింగాల రామయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేరుగు లక్ష్మణ్, సీనియర్ నాయకులు జక్కయ్య, అక్కల బాపు, మంతెన చిరంజీవి, చంద్రగిరి అశోక్, బీసీ నాయకుడు మహేశ్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కలెక్టర్‌ను కలిసిన నాల్గో తరగతి ఉద్యోగులు

ములుగురూరల్, జూన్ 22 : ములుగు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టీ ఎస్ దివాకరను శనివారం నాల్గో తరగతి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రమేశ్, కార్యదర్శి రాజేశ్వర్‌రావు, కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షులు ఐలమ్మ, ఆగయ్య, కార్యవర్గ సభ్యులు జశ్వంత్, రమాదేవి, సాజిద్, నారాయణ, పోశాలు, శ్రీకాంత్ ఉన్నారు.

కలెక్టర్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఉద్యోగులు

భూపాలపల్లి జిల్లాలో మోస్తరు వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూన్ 22 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ఉదయం 8:30 గంటల వరకు 39.7 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహదేవపూర్ మండలంలో 57.4 మిల్లీ మీటర్లు, పలిమెల 82.8 మి.మీ, మహాముత్తారం 24.6 మి.మీ, కాటారం 18.2 మి.మీ, టేకుమట్ల 25.2 మి.మీ, మొగుళ్లపల్లి 23.4 మి.మీ, చిట్యాల 35.8 మి.మీ, రేగొండ 15 మి.మీ, గణపురం 48.5 మి.మీ, మల్హార్‌రావు 54.2 మి.మీ, భూపాలపల్లి మండలంలో 52.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

25న బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీ డ్రా

మహదేవపూర్, జూన్ 22 : బెస్ట్ అవైలబుల్ స్కీంలో భాగంగా 3,5,8వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 25వ ఐటీడీఏ కార్యాలయంలో లక్కీ డ్రా తీయనున్నట్లు డీడీ పోచం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ స్కీంలో 128 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సకాలంలో లక్కీ డ్రాకు హాజరుకావాలని సూచించారు.

మత్స్య సంఘం చైర్మన్‌గా రాజు

గణపురం, జూన్ 22 : నాటకీయ పరిమాణాల మధ్య మత్స్య సంఘం చైర్మన్ ఎన్నిక ముగిసింది. ఈ నెల 19న మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే..తొమ్మిది మంది డైరెక్టర్లు ఎన్నికకాగా, అందులో చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శిని ఎన్నుకోవాల్సి ఉంది. చైర్మన్ పదవి కోసం మల్లబోయిన ఉప్పలయ్యను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రతిపాదించగా మిగతా డైరెక్టర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. చైర్మన్ పదవి కోసం పోటీపడుతున్న రమేశ్, ఉప్పలయ్య తీవ్ర ప్రయత్నం చేశారు. ఒక దశలో ఎవరికి వారే డైరెక్టర్లతో క్యాంపు ఏర్పాటు శారు. రెండో రోజు శనివారం ఉదయం ఇద్దరు తమ డైరెక్టర్లతో చైర్మన్ ఎన్నికకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఉప్పలయ్యకు చెందిన నలుగురు డైరెక్టర్లు బయటకు వెళ్లారు. ఐదుగురు సభ్యుల కోరం ఉండగా డీసీవో శైలజ ఓటింగ్ ద్వారా ఎన్నిక నిర్వహించారు. బుద్ధారం గ్రామానికి చెందిన మల్లబోయిన రాజు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుండ్ల రాజు, కార్యదర్శిగా కొంతం గణపతి, డైరెక్టర్లుగా మునగాల రమేశ్, దాట్ల రఘు ఎన్నికైనట్లు డీసీవో ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు కాంగ్రెస్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపింది. అలాగే గణపురం మత్స్య సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.



నియామక పత్రం అందుకుంటున్న మల్లబోయిన రాజు

సుభాష్‌కాలనీలో వ్యక్తి ఆత్మహత్య

భూపాలపల్లి రూరల్, జూన్ 22 : భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీలో ఉంటూ పురోహిత్యం చేస్తున్న కొండపర్తి కృష్ణ (28) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటిలో నుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని వందపడకల దవాఖానకు తరలించారు. అయితే కృష్ణ నాలుగు రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని స్థానికులు చెప్తున్నారు. కాగా, అతని మృతి కి గల కారణాలు తెలియాల్సి ఉంది.

కృష్ణ (ఫైల్)

నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడితే ఊరుకోం

ములుగురూరల్, జూన్ 22 : ములుగు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న 32 పోస్టుల భర్తీలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద పలువురు నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. సుమారు రూ. 2వేల మంది నిరుద్యోగులు 32 పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారని, దీనిలో మెరిట్ ఆధారంగా అభ్యర్థులను పోస్టులకు ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. పోస్టుల భర్తీకి కమిటీ సైతం ఉందని ఇవేవి చేయకుండా పోస్టులను భర్తీ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ నెల 24న మెడికల్ కళాశాల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా కలెక్టరేట్ కార్యాలయానికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రవిపాల్, సంజీవ, ప్రకాశ్ రెడ్డి, రమేశ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి తహసీల్దార్ సాయం

మంగపేట, జూన్ 22 : మండల కేంద్రంలోని వడ్డెరకాలనీకి చెందిన కుంచం శ్రీనివాస్ ఇల్లు గతేడాది కురిసిన భారీ వర్షాలతో కూలింది. విషయం తెలుసుకున్న స్థాన